# గడపగడపకూ సంక్షేమం

- అభివృద్ధి, సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయి
- వలస పక్షులు ఎన్నికలొచ్చినప్పుడే వస్తరు
- కల్లబొల్లి మాటలతో లబ్ధి పొందాలని చూస్తరు
- మీ కష్ట సుఖాల్లో పాలుపంచుకునే నన్ను ఆశీర్వదించండి
- బీఆర్ఎస్ వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్
- 6వ డివిజన్‌లో విస్తృత ప్రచారం



ప్రచారంలో మాట్లాడుతున్న చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 31: రాష్ట్రంలోని గడపగడపకూ బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయని, సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, అందిస్తున్న పథకాలే పార్టీని గెలిపిస్తాయని చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని 6వ డివిజన్‌లో పశ్చిమ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ మంగళవారం ప్రజా ఆశీర్వాద యాత్రలో పాల్గొని ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. డివిజన్‌లో పెద్ద ఎత్తున మహిళలంతా కలిసి వినయ్‌భాస్కర్‌కు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ మాట్లాడుతూ ఎక్కడికెళ్లినా ప్రజా ఆశీర్వాద యాత్రలో ప్రజల ఆదరణ చూసి ఈ సారి 50 వేల మెజార్టీతో ఖచ్చితంగా గెలుస్తానని ధీమాను వ్యక్తం చేశారు.పదేళ్లలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ఎన్నో జరిగాయని, అవే గెలిపిస్తాయన్నారు. ఎన్నికల సమయంలో వేరే పార్టీవాళ్లు వస్తారని, ఎన్నికలు ఉన్నా, లేకున్నా మీలో ఒక కుటుంబ సభ్యుడిగా ఏ సమస్య వచ్చినా అండగా ఉన్నానన్నారు. కరోనా కష్టకాలంలో ఇంటింటికీ తిరిగానని ఈ సందర్భంగా గుర్తుచేశారు. వరదలు వచ్చినప్పుడు, కష్టాలు వచ్చినా కష్టసుఖాల్లో పాలుపంచుకున్నానన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ లక్ష్యమన్నారు. కొంతమంది రాజకీయ నాయకులు, వలస పక్షుల వలే ఎన్నికలు వచ్చినప్పుడే ఇక్కడికి వస్తారని, కల్లబొల్లి మాటలు చెప్పి ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తున్నారన్నారు. మీ కష్టసుఖాల్లో పాలుపంచుకునే నన్నే మీరు ఆశీర్వదించి, భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గులాబీ జెండా అండగా ఉన్నన్ని రోజులు ప్రజలకు ఎలాంటి కష్టాలు రావన్నారు. మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ అయిన తర్వాత మరిన్ని పథకాలు వస్తాయన్నారు. తెలంగాణ పథకాలను చూసి ఓర్వలేక కాంగ్రెస్, బీజేపీ నాయకులు ప్రజలకు మాయమాటలు చెప్పి ఎన్నికల్లో ఓట్లు సాధించాలని చూస్తున్నారన్నారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండి, తెలంగాణను అభివృద్ధి చేసే పార్టీనే ఆదరించాలని కోరారు.

**బీఆర్ఎస్‌లో చేరికలు**

గ్రేటర్ 6వ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఉస్మాన్ ఆధ్వర్యంలో 200 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎన్నికల డివిజన్ ఇన్‌చార్జి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ అజీజ్‌ఖాన్, కార్పొరేటర్ చెన్నం మధు, మాజీ కార్పొరేటర్ మిర్యాల్‌కార్ దేవేందర్, ఓరం ప్రదీప్, కొండయ్య, అనురాం, కొత్తూరు జాక్ కన్వీనర్ తాడిశెట్టి క్రాంతికుమార్, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేశా.. మళ్లీ ఆశీర్వదించండి

- బీఆర్ఎస్ మ్యానిఫెస్టోకు సీఎం కేసీఆర్ గ్యారంటీ
- ప్రతిపక్షాల కల్లబొల్లి మాటలు నమ్మొద్దు
- బీఆర్ఎస్ హుస్నాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్
- కర్ణాటకలో కరంటు లేక రైతులు ఏడుస్తున్నరు
- 50 ఏండ్లల్లో దళితుల గురించి ఆ పార్టీ ఏనాడూ ఆలోచించలేదు
- మాజీ మంత్రి, నియోజకవర్గ ఇన్‌చార్జి ఇనుగాల పెద్దిరెడ్డి



సూరారంలో గౌడ కులస్తులతో ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

ఎల్కతుర్తి, అక్టోబర్ 31 : ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా శక్తివంచన లేకుండా ఐదేళ్లు మీకు సేవ చేస్తూ నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేశానని హుస్నాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని సూరారం, వల్భాపూర్, వీరనారాయణపూర్, దగ్గుర్‌పల్లి, పెంచికల్‌పేట, కోతులనడుమ గ్రామాల్లో మాజీ మంత్రి, నియోజకవర్గ ఇన్‌చార్జి ఇనుగాల పెద్దిరెడ్డి, జడ్పీ చైర్మన్ మారెపల్లి సుధీర్‌కుమార్‌తో కలిసి ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సతీశ్‌కుమార్ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమమే తన ధ్యేయమన్నారు. సీఎం కేసీఆర్ మళ్లీ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయి హ్యాట్రిక్ సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన వెంటనే మేనిఫెస్టోలో చెప్పిన విధంగా పథకాలు అమలు చేస్తామన్నారు. కేవలం ఓట్ల కోసం మాత్రమే వచ్చే ప్రతిపక్షాల కల్లబొల్లి మాటలు నమ్మవద్దన్నారు. హుస్నాబాద్‌లో ప్రజలు బీఆర్ఎస్ వైపే ఉన్నారన్నారు. మన రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు కాంగ్రెస్, బీజేపీ పాలిస్తున్న రాష్ట్రాల్లో ఎందుకు అమలు చేయడం లేదో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ఎల్కతుర్తి మండలం నేడు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, ఈ అభివృద్ధి ఇంకా ముందుకు సాగాలంటే బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలన్నారు. మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో పరాయి వారు పోటీ చేస్తే ఓట్లు ఎలా వేస్తామని, ఆత్మగౌరవంతో ఇంటి వారినే గెలిపించుకోవాలని ప్రజలను కోరారు. ఆయా గ్రామాల్లో పెద్దిరెడ్డి మాట్లాడుతూ మళ్లీ ఎమ్మెల్యేగా సతీశ్‌కుమార్ లక్ష మెజార్టీతో గెలుస్తారని, అందులో అనుమానం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ క్లచ్ బెంగుళూర్‌లో ఉంటే, గేర్ ఢిల్లీలో, డ్రైవర్లు హైదరాబాద్‌లో ఉన్నారని విమర్శించారు. ఏదో రాష్ట్రం నుంచి వచ్చిన నేతలు ఇక్కడి ప్రజలకు ఏం చేయాలో ఎలా తెలుసని ప్రశ్నించారు. టికెట్ల కోసం తన్నుకునే సంస్కృతి కాంగ్రెస్ పార్టీలో ఉందని, కాంగ్రెస్ పార్టీ సీఎం ఎవరో తెలియదన్నారు. ఆ పార్టీ చెప్తున్న ఆరు గ్యారంటీలకు వారంటీ లేదని, మన పథకాలకు మాత్రం గ్యారంటీ సీఎం కేసీఆర్ అన్నారు. రైతులకు 24గంటల కరంటు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని, నేడు పంజాబ్‌ని తలదన్నేలా వరిని మన రైతులు పండిస్తున్నారని తెలిపారు. జడ్పీ చైర్మన్ మారెపల్లి సుధీర్‌కుమార్ మాట్లాడుతూ కరీంనగర్ నుంచి ఈ నియోజకవర్గానికి వచ్చిన పొన్నం ప్రభాకర్‌కు ఈ ప్రాంతంపై అవగాహన లేదన్నారు. ఏ గ్రామం ఎక్కడ ఉంటుందో కూడా ఆయన తెలియదని అన్నారు. పొన్నం ప్రభాకర్ బీసీలకు ఏనాడు కూడా న్యాయం చేయలేదని, ఎంపీగా ఉండి జనగణన గురించి ఎందుకు మాట్లాడలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేగా సతీశ్‌కుమార్ నిత్యం ప్రజల్లో ఉంటూ అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాల్లో నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నారన్నారు. సీఎం కేసీఆర్ మన రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దారని, ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ ఆయన మార్గంలో నడుస్తూ ఎన్నో అభివృద్ధి పనులు చేశారని కొనియాడారు. ప్రజలు ఆలోచించి కారు గుర్తుకు ఓటేసి మళ్లీ ఎమ్మెల్యేగా సతీశ్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమాల్లో ఎంపీపీ మేకల స్వప్న, సొసైటీ చైర్మన్ శ్రీపతి రవీందర్‌గౌడ్, వైస్ ఎంపీపీ తంగెడ నగేశ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గొడిశాల సమ్మయ్యగౌడ్, సర్పంచ్‌లు కుర్ర సాంబమూర్తి, అంబాల మమత, చదిరం వసంత, సామల జమున, బోయినపల్లి రజిత, ఎంపీటీసీలు బోడ అనూష, చెవుల కొమురయ్య, రైల్వే బోర్డు మెంబర్ ఎల్తూరి స్వామి, మార్కెట్ డైరెక్టర్ తంగెడ మహేందర్, రైతుబంధు సమితి కోఆర్డినేటర్ పోరెడ్డి రవీందర్‌రెడ్డి, నాయకులు కడారి రాజు, బూర్గుల రామారావు, దేవేందర్‌రావు, సంపత్‌రావు, పిట్టల మహేందర్, పెద్ది శ్రీనివాస్‌రెడ్డి, గొల్లె మహేందర్, బచ్చు ఆనందం, మదన్‌మోహన్‌రావు, వెంకటేశ్‌యాదవ్, అల్లకొండ రాజు, మేకల కోమల, లోకిని సూరయ్య, సామల సురేశ్‌రెడ్డి, దుగ్యాని సమ్మయ్య, ముప్పు కుమార్, హింగె శివాజీ, కొంగ ప్రవీణ్, వేముల సమ్మయ్య పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌కు జనం నీరాజనం**

ఆయా గ్రామాల్లో మహిళలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ ప్రచారంలో పాల్గొన్నారు. బతుకమ్మలు, కోలాటాలు, బోనాలతో ఘనస్వాగతం పలికారు. అన్ని గ్రామాల్లో వాడవాడలా ర్యాలీగా తిరుగుతూ వొడితెల సతీశ్‌కుమార్ ప్రజలకు అభివాదం చేశారు. మహిళలు, వృద్ధులు సతీశ్‌కుమార్‌కు మంగళహారతులతో స్వాగతం పలికారు. గౌడ సంఘాల నాయకులు మోకులతో వచ్చి సతీశ్‌కుమార్‌కు మద్దతు తెలిపారు. అన్ని గ్రామాల్లో యువకులు బైక్ ర్యాలీలు నిర్వహించారు. బైక్‌లపై ఎక్కి ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ వారిని ఉత్సాహ పరిచారు. ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను లెక్కలతో సహా ప్రజలకు సతీశ్‌కుమార్ వివరించారు. సూరారం గ్రామంలో ప్రచార రథంపై ఉన్న సీఎం కేసీఆర్ చిత్రపటానికి వృద్ధురాలు మొక్కడం అందరినీ ఆకట్టుకుంది. మొత్తంగా ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ మండలంలో నిర్వహించిన ప్రచారం విజయవంతం కావడంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో నూతనోత్సాహం కనపడింది.



సమావేశంలో మాట్లాడుతున్న కడియం శ్రీహరి

# సేవ చేసే అవకాశమివ్వండి

- గర్మిళ్లపల్లిని ఆదర్శంగా తీర్చిదిద్దుతా
- బీఆర్ఎస్ పాలనలో దేశానికే అన్నం పెట్టే స్థాయికి ఎదిగాం
- 24 గంటల కరెంటా, 3 గంటలా.. ప్రజలే నిర్ణయించుకోవాలి
- కాంగ్రెస్, బీజేపీలకు ఓట్లు, సీట్ల మీద ధ్యాసే
- పేదలకు లబ్ధి జరుగుతుంటే ఆ పార్టీలు ఓర్చుకోలేక పోతున్నాయి
- బీఆర్ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి

ఐనవోలు, అక్టోబర్ 31 : పదేళ్ల క్రితం అన్నమో రామచంద్ర అన్న తెలంగాణ.. బీఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో దేశానికే అన్నపెట్టేలా మారిందని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని గర్మిళ్లపల్లి ఏర్పాటు చేసిన అత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా గ్రామానికి విచ్చేసిన కడియం శ్రీహరికి బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కడియం శ్రీహరి మాట్లాడారు. తాను 30 సంవత్సరాలుగా వరంగల్ జిల్లా రాజకీయల్లో ఉన్నానని, స్టేషన్ ఘన్‌పూర్ నియోవజర్గం నుంచి మూడుసార్లు ఎమ్మెల్యే, ఒక్కసారి ఎంపీ అయ్యానన్నారు. ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉన్నానని తెలిపారు. కానీ, 30 ఏళ్లలో మీకు సేవ చేసే అవకాశం రాలేదని, నేను ఘన్‌పూర్ ఎమ్మెల్యే ఉన్నప్పుడు గర్మిళ్లపల్లి వర్ధన్నపేట నియోకవర్గంలో ఉందని తెలిపారు. ఈ గ్రామం స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గానికి వచ్చినప్పటి నుంచి తాను ఎమ్మెల్యేగా లేనని తెలిపారు. ఇప్పుడు ఒక్క అవకాశం వచ్చిందని, మీకు సేవ చేసుకునేలా ఆశీర్వదించాలని కోరారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా ఉన్నప్పుడు ఈ గ్రామం మీద ప్రేమతో భూమి కొనుగోలు చేసి ఇండ్లు లేని పేదలకు స్థలాలను ఇచ్చి విషయం గుర్తు చేశారు. అలాగే, 300 ఎకరాల భూమిని పేద, నిరుపేదలకు పంపిణీ చేసిన్నట్లు తెలిపారు. మీరంతా అశీర్వదిస్తే గ్రామాన్ని అభివృద్ధిలో నియోజకవర్గంలో మొదటి స్థానం ఉంచేలా కృషి చేస్తానన్నారు.

**కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇవ్వలేదు..**

కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇవ్వలేదని, కేసీఆర్ నాయకత్వంలో ప్రజానీకం కొట్లాడి సాధించుకున్నారని కడియం శ్రీహరి అన్నారు. కాంగ్రెస్‌కు తెలంగాణ ప్రజలపైన ప్రేమ ఉంటే ఎంతో మంది ఎందుకు ప్రాణ త్యాగం చేశారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీనే రాష్ట్రం ఇవ్వకుండా జాప్యం చేసిందన్నారు. అందుకే వందలాది మంది ఆత్మబలిదానాలు చేసుకున్నారన్నారు. మన బిడ్డల ఆత్మబలిదానాలకు కాంగ్రెస్ నాయకులే సమాధానం చెప్పాలన్నారు. పేద ప్రజలకు లబ్ధి జరితే కాంగ్రెస్ , బీజేపీలు ఓర్చుకుంటలేవని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కొనసాగే పథకాలను ఆపాలని ఈసీకి లేఖలు రాస్తున్నట్లు తెలిపారు. ప్రజలే అలోచించి, 24 గంటల ఉచిత కరెంటు ఇచ్చే బీఆర్ఎస్ కావాలా? 3 గంటల కరెంటు ఇచ్చి కొర్రీలు పెట్టే కాంగ్రెస్ పార్టీ కావాలో తేల్చుకోవాలన్నారు.

**కాంగ్రెస్, బీజేపీ నాయకులను నిలదీయాలి**

బీజేపీ, కాంగ్రెస్ నాయకులకు ఎన్నికలు వచ్చిన్నప్పుడు మాత్రమే గ్రామాలు గుర్తుకు వస్తాయని, ప్రచారానికి వచ్చిన ఆ నాయకులను ప్రజలే నిలదీయాలని కడియం శ్రీహరి అన్నారు. కేసీఆర్ కొత్తగా ప్రవేశపెట్టి మ్యానిఫెస్టోతో అందరికీ లబ్ధి జరుగుతుందన్నారు. గర్మిళ్లపల్లి ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల్లి శ్రీరాములు, ఎంపీపీలు మార్నేని మధుమతి, సుదర్శన్, మార్కెట్ చైర్మన్ రాజు, సొసైటీ చైర్మన్ కరుణాకర్‌రావు, సర్పంచ్ మల్లికాంబ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జయపాల్‌రెడ్డి, రైతుబంధు సమితి జిల్లా కమిటీ సభ్యులు బ్రహ్మారెడ్డి, వైస్ ఎంపీపీ కనుకయ్య, డైరెక్టర్లు శంకర్, పద్మ, నాయకులు రమేశ్, మల్లేశం, ఎల్‌వీఆర్, కుమారస్వామి, ప్రేమదాసు, రాజయ్య, ప్రతాప్‌రెడ్డి, నాగరాజు, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే నా ఎజెండా

జఫర్‌గఢ్ : ప్రజలు ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపిస్తే గ్రామాల అభివృద్ధే ఎజెండాగా పని చేస్తానని బీఆర్ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని కూనూరు, రఘునాథపల్లి, ఉప్పుగల్లు, తమ్మడపల్లి(ఐ), తిమ్మంపేట గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన పార్టీ గ్రామ స్థాయి విస్తృత సమావేశాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కడియం శ్రీహరి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యేగా అభ్యర్థిగా తనకు అవకాశం ఇచ్చారని, ప్రజలు ఆదరిస్తే ఎమ్మెల్యేగా సేవలందిస్తానని అన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న బీఆర్ఎస్ పాలనపై ఆరోపణలు చేస్తున్న కాంగ్రెస్, బీజేపీకి ప్రజలు గుణపాఠం చెప్పాలని కడియం శ్రీహరి కోరారు. తెలంగాణలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎందుకు అమలు చేయడం లేదో నిలదీయాలని ఆయన ప్రజలను కోరారు. కాగా, బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశాలకు హాజరైన ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరికి స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు.